సంపుటి : 10
సంచిక : 28
ఆదివారం
25 అక్టోబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

విశ్వంవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999

బొత్స సత్యనారాయణకు షాక్..

బొత్స చైతన్య నామినేషన్ తిరస్కరణ



పూసపాటిరేగ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి జిల్లా పరిషత్ ఎన్నికల్లో తొలి ఎదురుదెబ్బ తగిలింది. పూసపాటిరేగ మండలం జడ్పీటీసీ స్థానానికి వైసీపీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన బొత్స సత్యనారాయణ సోదరుడి కుమారుడు బొత్స చైతన్య నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ మిగతా .. 2లో..

ఏబీవీ సలహాలు స్వీకరిస్తా..

అలాంటి పోస్టులను పట్టించుకోను

వంగవీటి రాధా



విజయవాడ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరఫున బరిలో ఉన్న జనసేన నేత వంగవీటి రాధా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి, స్వతంత్ర అభ్యర్థి అయిన మిగతా .. 2లో..

ఎస్ఈసీ, పోలీసులపై

అంబటి ఫైర్

రజనిపై దాడి దారుణమన్న మాజీ మంత్రి



గుంటూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో హింసను ప్రేరేపిస్తూ ఎన్నికలు నిర్వహించడం ఎందుకని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) న్యాయం, ధర్మంతో కాకుండా టీడీపీకి అనుకూలంగా ఏకపక్ష మిగతా .. 2లో..

నామినేషన్లు వేయకుండా అభ్యర్థులను అడ్డుకున్నారంటూ

వైసీపీ హైకోర్టులో పిటిషన్



విజయవాడ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల గడువును మరో 48 గంటలు పొడిగించాలని కోరుతూ వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. వైసీపీ మిగతా .. 2లో..

ఢిల్లీలో అమిత్‌షా, అశ్విని వైష్ణవ్‌లతో

సీఎం చంద్రబాబు భేటీ..

- రైల్వే, ఐటీ రంగాల్లో కీలక హామీలు
- రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ అంశాలపై అమిత్ షా, చంద్రబాబు మధ్య చర్చ
- ఏపీలో రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- ఏపీని సెమికండక్టర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం మద్దతు
- విశాఖ నుంచి బెంగళూరుకు వందే భారత్ స్లీపర్ రైలుకు ఆమోదం
- రాష్ట్రంలోని 9 పోర్టులకు రైల్వే కనెక్టివిటీ కల్పించేందుకు అంగీకారం
- విజయవాడ బైపాస్ సహా పలు కీలక రైల్వే ప్రాజెక్టులను ప్రతిపాదించిన సీఎం చంద్రబాబు





ఢిల్లీ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో జరిపిన సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే, ఐటీ రంగాల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో జరిపిన భేటీలో పలు కీలక హామీలు, ఆమోదాలు లభించాయి. రాష్ట్ర భవిష్యత్‌కు అత్యంత కీలకమైన సెమికండక్టర్ డిజైన్, ఏఐ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగా మిగతా .. 2లో..

తుపాను హెచ్చరికలపై

సీఎం చంద్రబాబు సమీక్ష

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

అమరావతి, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో పాటు తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. సీఎస్ సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్ అధికారులతో సీఎం రివ్యూ చేశారు. ప్రజలకు ముందస్తు సూచనలు జారీ చేయడంతో పాటు, అధికార యంత్రాంగం మిగతా .. 2లో..

వస్తోంది తుపాను కాదు..

అతి తీవ్ర తుపాను

ఏపీకి ఐఎండీ హెచ్చరిక



విశాఖపట్నం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది రానున్న కొద్ది రోజుల్లో 'అతి తీవ్ర తుపాను'గా మారి రాష్ట్రంపై పెను ప్రభావం చూపనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్టోబర్ 28న బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలకు 'పీ-సైక్లోన్ వాచ్' జారీ చేసింది. న్యూఢిల్లీలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శనివారం విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం.. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 820 కిలోమీటర్లు, కాకినాడకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి, మిగతా .. 2లో..

షర్మిలకు జగన్ లేఖ.. మేనకోడలి పెళ్లికి

బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ

- చెల్లెలు షర్మిలకు జగన్ రాసిన లేఖను బయటపెట్టిన వైసీపీ
- కుమార్తె పెళ్లి తన బెంగళూరు నివాసంలో వద్దని లేఖలో జగన్ స్పష్టీకరణ
- తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని వివరణ
- ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ లోటస్ పాండ్‌ను పరిశీలించాలని సూచన



తాడేపల్లి, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : వైసీపీ అధినేత జగన్ తన సోదరి షర్మిలకు రాసిన ఓ లేఖను ఆ పార్టీ తాజాగా విడుదల చేసింది. షర్మిల కుమార్తె అంజలి వివాహానికి సంబంధించి అక్టోబర్ 9న రాసిన ఈ లేఖలో, పెళ్లి వేదిక విషయంలో జగన్ తన అభ్యంతరాలను, కారణాలను స్పష్టంగా వివరించారు. మేనకోడలు అంజలి వివాహం జరగనుండటం పట్ల మిగతా .. 2లో..

వైసీపీ పాలనలో మున్సిపాలిటీలు సర్వనాశనం..

ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారు?

- వైసీపీ ఐదేళ్ల పాలనలో మున్సిపాలిటీలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని పర్చూరి అశోక్ బాబు విమర్శ
- కేంద్ర నిధులను దారి మళ్లించి, చెత్త పన్నుతో ప్రజలపై భారం మోపారని ఆరోపణ
- స్థానిక ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భాయమని, ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య

మంగళగిరి, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : గత వైసీపీ పాలనలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు పూర్తిగా సర్వనాశనమయ్యాయని, పట్టణాలను విధ్వంసం చేసి ప్రజలపై మోయలేని భారం మోపిన జగన్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నేత పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.



నిధుల దారి మళ్లింపు.. విధ్వంసకర పాలన

జగన్ పాలనలో జరిగిన అతిపెద్ద విధ్వంసం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి పట్టణాలు, మిగతా .. 2లో..

అల్లూరి జిల్లాలో

పేలుడు ప్రమాదం

- రోడ్డు పనుల కోసం కొండను పేల్చుతుండగా ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో టీచర్, డ్రైవర్, ముగ్గురు కూలీలు



అనంతపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనుల కోసం కొండను పేల్చే క్రమంలో జరిగిన పేలుడులో ఐదుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. అనంతగిరి మండలం పినకోట సమీపంలో మిగతా .. 2లో..

రక్షణ రంగంలో

అగ్రగామిగా భారత్

సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష



హైదరాబాద్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా 'రక్షా ఎక్స్‌పో-2026'ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలోని తాజ్ ఫలక్‌నుమాలో నిర్వహించిన 'రక్షా ఎక్స్‌పో-2026' కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు రక్షణ రంగ నిపుణులు, సాయుధ దళాల అధికారులు, మిగతా .. 2లో..

కేంద్ర పథకాల నిధులను

త్వరగా రాబట్టాలి

సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను త్వరగా రాబట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై సచివాలయంలో సీనియర్ అధికారులతో సీఎస్ సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ స్పష్టం చేశారు. నిధుల మిగతా .. 2లో..

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇంతకీ విషయం ఏంటంటే..? పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు మండిపోతున్నాయి. దాంతో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. దీంతో విమానయాన సంస్థలు పెంచే మిగతా .. 2లో..



ఆపరేషన్ సిందూర్.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట



వాషింగ్టన్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. అణ్వాయుధాలు కలిగిన భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ గొప్పలుపోయారు. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలను ఆపానని చెప్పుకొచ్చారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఫ్లోరిడాలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. పాకిస్థాన్‌లోని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీలో అమిత్ షా, అశ్విని వైష్ణవ్‌లతో

సీఎం చంద్రబాబు భేటీ..

భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై రాష్ట్ర ప్రగతికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను ఆయన ముందుంచారు. ఈ భేటీలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. ఒకటి, ఆంధ్రప్రదేశ్‌ను సెమికండక్టర్ డిజైన్, తయారీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడం. రెండోది, రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ఈ రెండు అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. సెమికండక్టర్ రంగంలో పరిశోధన, అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపునకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ద్వారా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. అలాగే, కృత్రిమ మేధ అభివృద్ధి, ఏఐ మౌలిక సదుపాయాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

పట్టాలెక్కుపున్న రైల్వే ప్రాజెక్టులు

రైల్వే రంగంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లను, అవసరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రికి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయాలని, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లకు ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని 9 పోర్టుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన రైల్వే కనెక్టివిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పోర్టుల ద్వారా ఎగుమతులు, దిగుమతులు పెరిగి పారిశ్రామికాభివృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు భారీ ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ బైపాస్ లైన్ నిర్మాణానికి రూ.3,197 కోట్లు, కొవ్వూరు–భద్రాచలం రైల్వే ప్రాజెక్టుకు రూ.2,860 కోట్లు, ఒంగోలు--దొనకొండ రైల్వే ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లు, అనకాపల్లి--కొత్తవలస బైపాస్ ప్రాజెక్టుకు రూ.2,190 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు కొత్త వంతెనల నిర్మాణం ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అమరావతి--విశాఖపట్నం మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు చేయాలని, అలాగే విజయవాడ--ఇటార్సీ, ఖరగ్‌పూర్--విజయవాడ రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచేలా నాలుగు లైన్ల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించారు. అమరావతి, విశాఖపట్నంలో భారీ కోచింగ్ టెర్మినళ్ల ఏర్పాటుకు, రైల్వే ఫీఏసీయూ కార్యాలయాలను అమరావతిలో నెలకొల్పే అంశంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

విశాఖ వాసులకు శుభవార్త.. కొత్త రైళ్లకు పచ్చజెండా

ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే దిశగా ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే స్పందించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు స్లీపర్ సౌకర్యంతో కూడిన వందే భారత్ రైలును నడిపేందుకు ఆయన అంగీకారం తెలిపారు. దీనితో పాటు, విశాఖపట్నం--తిరుపతి మధ్య పగటిపూట సీటింగ్ సౌకర్యంతో మరో ప్రత్యేక రైలును ప్రవేశపెట్టేందుకు కూడా సమ్మతించారు. కొత్తగా నిర్మించిన కనిగిరి--విజయవాడ రైల్వే మార్గంలో ప్రయాణికుల రైలు సేవలను వెంటనే ప్రారంభించాలని సీఎం కోరారు. ముఖ్యమంత్రి వెంట ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. మొత్తం మీద, ఈ చర్చలను రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా సాగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ రాత్రి ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి విజయ్ బిష్ణోయ్ ఇంట జరిగే పెళ్లి వేడుకలో చంద్రబాబు పాల్గొననున్నారు. చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలోనే బస చేసి, ఆదివారం ఉదయం విజయవాడకు తిరిగి రానున్నారు.

తుపాను హెచ్చరికలపై

సీఎం చంద్రబాబు సమీక్ష

అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం తుపానుగా బలపడే అవకాశం ఉందని, మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ నేపథ్యంలో తీరప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని లోతట్టు కాలనీల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించేలా అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

బొత్స సత్యనారాయణకు షాక్..

బొత్స చైతన్య నామినేషన్ తిరస్కరణ

అధికారి ఈరోజు తిరస్కరించారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా, బొత్స చైతన్య అర్హత పై జనసేన జడ్పీటీసీ అభ్యర్థి కోట్ల రేవతి రాతపూర్వకంగా అభ్యంతరం తెలిపారు. చైతన్యకు విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 41వ వార్డులో ఓటు హక్కు ఉందని, ఆయన స్థానికేతరుడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుతో పాటు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, చైతన్య నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, పార్టీ న్యాయవాదులు వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి అప్పీల్ చేశారు. ఈ అప్పీల్‌పై కలెక్టర్ తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. ఒకవేళ ఈ తిరస్కరణ ఖరారైతే, పూసపాటిరేగ జడ్పీటీసీ బరిలో వైసీపీకి అభ్యర్థి లేకుండా పోయే అవకాశం ఉంది.

ఏజీపీ సలహాలు స్వీకరిస్తా..

అలాంటి పోస్టులను పట్టించుకోను

ఏబీ వెంకటేశ్వరరావు సలహాలను సైతం నగరాభివృద్ధి కోసం తీసుకుంటానని ఆయన ప్రకటించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సోషల్ మీడియా వేదికగా కమ్మ, కాపు సామాజికవర్గాల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి పోస్టులను తాను అస్సలు పట్టించుకోనని రాధా స్పష్టం చేశారు. ఏబీ వెంకటేశ్వరరావు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, ఆయనతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని తెలిపారు. తాను మేయర్‌గా గెలిస్తే, ఆయన్ను కలిసి నగర అభివృద్ధిపై సలహాలు అడుగుతానని అన్నారు. "ఏబీ వెంకటేశ్వరరావు రాధి దగ్గర సలహాలు తీసుకుంటాను. ఆయనకు మంచి అవగాహన, అనుభవం ఉన్నాయి" అని తెలిపారు. విజయవాడ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం, ఇతర ప్రజా సమస్యలపై దృష్టి సారించడమే తన ప్రధాన లక్ష్యమని రాధా తెలిపారు. ఒక ఎమ్మెల్యే కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం అవుతారని, కానీ నగరంలోని మూడు నియోజకవర్గాలతో మేయర్‌కు సంబంధాలు ఉంటాయని, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయలేదని గుర్తుచేసిన రాధా, ఇప్పుడు కూటమిలోని అన్ని పార్టీల నేతల మద్దతుతో మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని, నగరాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎస్ఈసీ, పోలీసులపై అంబటి ఫైర్

నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని విమర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో పోలీసులు, టీడీపీ నాయకులు కలిసి వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కొని, వారిపై దాడులు చేస్తున్నారని అంబటి ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజనిపై పోలీసులు దాడి చేయడం దారుణమని, తమ నేతలను ఎందుకు హౌస్ అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా జరగకపోతే అది చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యమే అవుతుందని అన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీ అభ్యర్థులను కూడా టీడీపీ వాళ్లు కొడుతున్నారని అంబటి వ్యాఖ్యానించారు. చంద్రబాబును మోస్తున్న జనసేన నాయకులపైనే దాడులు జరుగుతున్నాయని, పవన్ కల్యాణ్ భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ గూండాలు మహిళల చీరలు లాగుతూ దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, ఈ అరాచకాలకు చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్ తప్పకుండా పర్యవసానాలు అనుభవిస్తారని అంబటి రాంబాబు హెచ్చరించారు.

నామినేషన్లు వేయకుండా అభ్యర్థులను అడ్డుకున్నారంటూ

వైసీపీ హైకోర్టులో పిటిషన్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. పలుచోట్ల తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, వారిపై దాడులు జరిగాయని పిటిషనర్ తరఫున న్యాయవాది వాదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తమ అభ్యర్థులకు భద్రత కల్పించాలని కూడా కోరారు. అయితే, వైసీపీ వాదనను రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ తోసిపుచ్చారు. వైసీపీ ఇప్పటికే ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి 12,500కు పైగా నామినేషన్లు దాఖలు చేసిందని, అక్కడక్కడా జరిగిన ఘటనలను రాష్ట్రవ్యాప్త సమస్యగా చిత్రీకరిస్తున్నారని ఆయన వాదించారు. అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వస్తే వారికి భద్రత కల్పించాలని సర్కులర్లు జారీ చేశామని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు నిన్న ముగిసింది. ప్రస్తుతం నామినేషన్ల గడువు పొడిగింపుపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వని హైకోర్టు, సోమవారం దీనిపై తదుపరి విచారణ జరపనుంది.

వస్తోంది తుపాను కాదు..

అతి తీవ్ర తుపాను

అక్టోబర్ 25న తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిక్కుగా ప్రయాణించి మరింత శక్తిని పుంజుకోనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా, 27 నాటికి తీవ్ర తుపానుగా, 28వ తేదీ ఉదయం నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుంది. అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తుపాను ఏర్పడటానికి, అది బలపడటానికి సముద్రంలో పరిస్థితులు అత్యంత అనుకూలంగా ఉన్నాయని వాతావరణ నివుణులు విశ్లేషిస్తున్నారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం, మాడెన్-జూలియన్ ఆసిలేషన్ వంటి వాతావరణ అంశాలు ఈ తుపాను తీవ్రతను పెంచేందుకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వాతావరణ నమూనాలు (మోడల్స్) కూడా ఈ తుపాను ఏపీ తీరం వైపే వస్తుందని, అతి తీవ్రంగా మారుతుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని నమూనాలు ఒడిశా లేదా తమిళనాడు వైపు సూచించినప్పటికీ, అందుకు అవకాశాలు తక్కువ అని భావిస్తున్నారు. ప్రస్తుత అంచనాల కచ్చితత్వంపై వాతావరణ శాఖ స్పందించింది. తుపాను మార్గం, తీవ్రతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సమాచారాన్ని అందిస్తామని తెలిపింది. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు, సముద్రపు అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.

షర్మిలకు జగన్ లేఖ.. మేనకోడలి పెళ్లికి

బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ

జగన్ తొలుత సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ వేడుకను బెంగళూరులోని తన నివాసంలో నిర్వహించాలని షర్మిల కుటుంబం భావిస్తున్నట్లు తెలిసిందని, కానీ అక్కడ ఈ కార్యక్రమం నిర్వహిస్తే తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన అంశాలను విస్మరించవద్దని షర్మిలను కోరారు. బెంగళూరులోని ఇల్లు తన కుటుంబ నివాసమని, అక్కడ తాము సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని జగన్ నొక్కిచెప్పారు. తన సొంత పిల్లల వివాహం విషయంలో కూడా భద్రత దృష్ట్యా తాను ఇలాంటి నిర్ణయమే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తన ఇబ్బందులను ఇప్పటికే కొందరి ద్వారా తెలియజేసినా, తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధ కలిగించిందని అవేదన వ్యక్తం చేశారు. తన పరిస్థితిని అర్థం చేసుకొని, రయుసేసి మరో వేదికను ఎంచుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లోనైనా వివాహం జరుపుకోవచ్చని సూచించారు. అంబటి వివాహ ఏర్పాట్లకు సంబంధించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో, జగన్ షర్మిలకు స్పష్టం చేసేందుకే వైసీపీ ఈ లేఖను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

వైసీపీ పాలనలో మున్సిపాలిటీలు సర్వనాశనం..

ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారు?

పంచాయతీలకు రావాల్సిన నిధులను ఆయన సొంత పథకాలకు దారి మళ్లించడమేనని అశోక్ బాబు ఆరోపించారు. "నేపాల్‌లో భూకంపం వస్తే 15-20 సెకన్లలో ఎలా అతలాకుతలమైందో, జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిస్థితి కూడా అచ్చం అలాగే తయారైంది. మురుగు కాల్వల్లో చల్లడానికి బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దుస్థితికి స్థానిక సంస్థలను దిగజార్చారు" అని ఆయన విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చిన వేల కోట్ల రూపాయలను దారి మళ్లించడంతో, కేంద్రమే నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి నిధులు జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది రాష్ట్ర పరువతిని ఢిల్లీ స్థాయిలో దెబ్బతీసిందని మండిపడ్డారు.

పన్నుల భారం.. పేదల కడుపు కొట్టిన వైనం

టీడీపీ హయాంలో పేదల ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లను కక్షగట్టి మూసివేసి పేదల కడుపు కొట్టారని అశోక్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "చెత్త మీద పన్ను వేసి, నెలకు రూ. 20 కట్టకపోతే పంపు కనెక్షన్లు కట్ చేస్తామని ప్రజలను బెదిరించారు. అలా వసూలు చేసిన రూ.200 కోట్లకు పైగా సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లింది?" అని ప్రశ్నించారు. అంతేకాకుండా, అద్దె ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని మార్చి, ఆస్తి విలువ ఆధారంగా పన్నులు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపారని, గతంలో రూ.6,000 ఉన్న తన ఇంటి పన్నే నేడు రూ.15,000 అయ్యిందంటే సామాన్యుల పరిస్థితి ఏంటని నిలదీశారు.

టిడ్కో ఇళ్లు, పేదల ఇళ్ల స్థలాల్లో భారీ స్కామ్‌లు

పేదల ఆత్మగౌరవ ప్రతీకలైన టిడ్కో ఇళ్లను శిథిలావస్థకు చేర్చి, అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మార్చిన పాపం వైసీపీదేనని అశోక్ బాబు విమర్శించారు. "టీడీపీ నిర్మించిన లక్షలాది ఇళ్లను పేదలకు ఇవ్వకుండా ఐదేళ్లు నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటికి మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అప్పగిస్తోంది. పేదలకు సెంటు స్థలం పేరుతో నివాసయోగ్యం కాని భూములను రూ.6,000 కోట్ల భారీ స్కామ్‌తో కొనుగోలు చేసి, వైసీపీ నేతలు పంచుకున్నారు" అని ఆయన ఆరోపించారు.

కూటమి పాలనలో పట్టణాలకు పూర్వవైభవం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాల అభివృద్ధికి మహర్దశ పట్టిందని అశోక్ బాబు తెలిపారు. "జగన్ తన పాలనలో ఏనాడూ రూ.7,000 కోట్లకు మించి బడ్జెట్ ఇవ్వలేదు. కానీ మేము ఏకంగా రూ.14,000 కోట్లు కేటాయించాం. రూ.2,500 కోట్లతో 6,000 కిలోమీటర్ల రోడ్లను బాగు చేశాం, 883 కిలోమీటర్ల అంతర్గత సీసీ రోడ్లు పూర్తి చేశాం. 269 అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించి రోజుకు 2 లక్షల మందికి భోజనం పెడుతున్నాం" అని వివరించారు. ఆగిపోయిన అమృత్, జల్ జీవన్ మిషన్ పథకాలకు రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయడంతో, రూ.16,000 కోట్ల విలువైన ప్రాజెక్టులతో ప్రతి ఇంటికీ తాగునీరు అందుబాటులోకి రానుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల గౌరవేతనాన్ని కట్టుబడి ఉన్నామని, వారికి రూ.1 కోటి ప్రమాద బీమా అందిస్తున్నామని, చెత్త సేకరణకు 2,000 బ్యాటరీ వాహనాలను ప్రవేశపెట్టామని అశోక్ బాబు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇచ్చిన అదనపు నామినేషన్ల గడువు ముగిసినా, వైసీపీ ప్రచారం చేసుకున్నట్లుగా నామినేషన్లు వెల్లువెత్తలేదని, వారి డ్రామాలు ఫలించలేదని అన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోవడానికి ఒక్క పని కూడా లేని వైసీపీ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం ఖాయమని, పట్టణ ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అశోక్ బాబు జోస్యం చెప్పారు.

అల్లూరి జిల్లాలో

పేలుడు ప్రమాదం

రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కొండను తొలిగించేందుకు కార్మికులు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగించి పేలుడుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ టిప్పర్ లారీ పేలుడు ధాటికి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒక టీచర్, టిప్పర్ డ్రైవర్‌తో పాటు ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, పోలీసుల ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతులను టీచర్ సునీత (డైజెగ్), మణి (దేవరాపల్లి), నారాయణ రావు (బీడకాడ), పవన్ కుమార్ (కడవ)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రక్షణ రంగంలో

అగ్రగామిగా భారత్

డిఫెన్స్ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం. అంతర్జాతీయ వేదికపై రక్షా ఎక్స్ పోను తీర్చిదిద్దాలన్నది నా ఆలోచన. హైదరాబాద్ ఒక వ్యూహాత్మక ప్రదేశంగా దేశంలో కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరం. సముద్ర లేకపోయినా నౌకాదళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోంది. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా తీర్చిదిద్దాం. రక్షణ రంగంలో భారత్‌ను అగ్రగామిగా చూడాలన్నదే నా ఆకాంక్ష. రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. రక్షణ రంగ పరిశ్రమలకు తెలంగాణ అతిపెద్ద కేంద్రం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో పెట్టుబడులపై మీ ప్రణాళికలను రెట్టింపు చేయండి. మీ లక్ష్య సాధనలో సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. తెలంగాణను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చాలి. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలి. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా.. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా సాధించాలన్నదే నా లక్ష్యం. రాజకీయంగా భేదాభిప్రాయాలున్నా.. పెట్టుబడుల విషయంలో లేవు. త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0 విడుదల చేయబోతున్నాం. రక్షణ రంగంలో దేశాన్ని అగ్రగామి శక్తిగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేద్దాం" అని సీఎం పిలుపునిచ్చారు.

కేంద్ర పథకాల నిధులను

త్వరగా రాబట్టాలి

విడుదలకు అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ అంశాల పరిష్కారం కోసం కేంద్ర అదనపు కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైతే తాను నేరుగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో చర్చిస్తానని తెలిపారు. సమావేశంలో ఉన్నతాధికారులు మహేష్ దత్ ఎక్కా, దానకిషోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానీయా, యోగితారాణా తదితరులు పాల్గొన్నారు.

థాంక్యూ విజయ్..: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పోస్ట్

ధరల భారం ప్రయాణికులపై పడుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ ప్రభుత్వం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను గణనీయంగా తగ్గించింది. దీనిపైనే ఆయనకు కేంద్రం అరుదైన ప్రశంస దక్కింది. "తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. విమానయాన రంగానికి ఇది మేలు చేసే చర్య. విజయ్ మీరు మూపిన దారపకు థాంక్యూ. విమాన ప్రయాణాలు భారంగా మారకుండా చూసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఇలాంటి సమన్వయం ఎంతో అవసరం. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలే మనందరి తొలి ప్రాధాన్యం" అని రామ్మోహన్ నాయుడు విజయ్‌ను కొనియాడారు.

ఆపరేషన్ సిందూర్.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట

ఉగ్రస్థావరాలపై మే 2025లో భారత్ ప్రతీకార దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఐక్యరాజ్య సమితి నుంచి ఎలాంటి సహకారం లేకపోయినా.. యుద్ధాన్ని నిలువరించినట్లు చెప్పుకొచ్చారు. ఐక్యరాజ్యసమితికి ఒక్క ఫోన్ కాల్ కూడా చేయకుండా.. కేవలం దౌత్యపరమైన మార్గాల ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలను నిలువరించానని, అయినా నోబెల్ శాంతి బహుమతి రాలేదని నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు పాకిస్థాన్ విషయంలో మూడో దేశం జోక్యాన్ని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఆమెరికా మధ్యవర్తిత్వం ఏమీ లేదని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. పాకిస్థాన్ అభ్యర్థన మేరకు.. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు జరిపిన చర్చలు సఫలం కావడంతో మిలిటరీ చర్యను నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ట్రంప్ మాత్రం ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు తాపత్రయపడుతున్నారు.

ఎడిటర్ వాయిస్

'కూటమి'కి ఇలాంటి ప్రచారం మంచిదేనా?

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి పార్టీలకు సీట్ల సర్దుబాటు వ్యవహారం తలనొప్పిగా మారిన విషయం తెలిసిందే.

ఏపీలో కూటమి పార్టీల మధ్య జరుగుతున్న చర్చలపై రాజకీయంగానే కాకుండా.. వ్యక్తిగతంగా కూడా.. ఇబ్బందికర అంశాలు తెరమీదికి వస్తున్నాయి. కొన్ని కొన్ని విషయాలు నాలుగు గోడల మధ్యే జరిగిపోవాలి. కూటమి పార్టీల ముఖ్య నేతల విషయాలు కూడా.. నాలుగు గోడల మధ్యే ఉండాలి. కానీ.. ఎవరు బయటకు చెబుతున్నారో.. ఎందు కు చెబుతున్నారో.. తెలియదు కానీ.. నాలుగు గోడల మధ్య ఉండాల్సిన విషయాలు సోషల్ మీడియాలోకి వస్తున్నాయి. తద్వారా.. ప్రజల్లో కూటమి పార్టీలపై చులకన భావం పెరుగుతోందన్న చర్చ సాగుతోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి పార్టీలకు సీట్ల సర్దుబాటు వ్యవహారం తలనొప్పిగా మారిన విషయం తెలిసిందే. స్థానిక ఎన్నికల్లో మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటు అయిపోయిందని అనుకున్నా.. తర్వాత టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన రెబల్స్ రంగంలోకి దిగి నామినేషన్ వేశారు. దీనిపై పార్టీలు మౌనంగా ఉన్నాయి. ఇక, తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వ్యవహారం తెరమీదకు వచ్చింది. వీటికి కూడా నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసిపోయింది. కానీ.. సీట్ల పంపకాల విషయం మాత్రం తెగలేదు.

దీంతో పవన్ కల్యాణ్.. చంద్రబాబు పదే పదే కలుసుకోవడం.. సీట్ల సర్దుబాటుపై పవన్ అభ్యర్థించడం వంటివి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కథనాలుగా వస్తున్నాయి. అదేసమయంలో ప్రధాన మీడియాలోనూ ఇదే చర్చ సాగుతోంది. సహజంగానే కూటమి అన్నాక.. సీట్ల సర్దుబాటు అంత ఈజీకాకపోవచ్చు. అనుకున్నంత తేలిక కూడా కాదు. కానీ.. ఈ అంతర్గత విషయాలు సాధ్యమైనంత వరకు నాలుగు గోడల మధ్యే పరిష్కారం అయి.. ఇరు పక్షాలు ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత.. సంయుక్త మీడియా సమావేశం నిర్వహిస్తే.. అది విమర్శలకు తావిచ్చేది కాదు.

కానీ, పదే పదే జనసేన అధినేత పవన్.. టీడీపీ అధినేతను కలుసుకున్నారని.. సీట్లపై చర్చించారని.. ఇంకా కొలిక్కి రాలేదని వార్తలు రావడంపై అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక, జనసేన కోరుతున్న సీట్లు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా లేదన్న ప్రచారం కూడా మరోవైపు టీడీపీ వర్గాల నుంచే జరుగుతోంది. జనసేన నాయకులు కూడా అసంతృప్తితోనే ఉన్నారన్న వాదన బలపడుతోంది. దీనికి కారణం.. అంతర్గతంగా చర్చించి.. ఒక నిర్ణయానికి రావాల్సిన సీట్ల వ్యవహారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు లీకు చేయడమేనన్నది ఇరు పార్టీల్లోని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. ఇలా చేయడం వల్ల.. కూటమిపై చులకన భావం పెరుగుతుందని అంటున్నారు. సో.. ఈ విషయాన్ని ఇరు పార్టీలు గమనించి.. చర్చలను సాధ్యమైనంత వరకు రహస్యంగానే పూర్తి చేయడం మంచిదని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

క్రైమ్ వాయిస్

మంజీరా నదిలోకి స్నానానికి వెళ్లి.. ఇద్దరి మృతి

ముగ్గురు సురక్షితం



పాపన్నపేట, విశ్వం వాయిస్ న్యూస్ : మంజీరా నదిలో స్నానానికి వెళ్లిన ఐదుగురు ప్రమాదవశాత్తు నీటిలో మునగగా.. ఇద్దరు మృతి చెందారు. ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొచ్చన్‌పల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొచ్చన్‌పల్లి గ్రామానికి చెందిన కంటాల కపిల్, స్వప్న దంపతులకు ముగ్గురు కుమార్తెలు. రెండో కూతురు స్నూని (16) రామక్కపేటలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. రెండు రోజుల క్రితం స్వప్న సోదరి అయిన అదే మండలం చీకోడ్ గ్రామానికి చెందిన దోగారి మంజుల(30)తో పాటు మరికొంత మంది బంధువులు పొచ్చన్‌పల్లికి వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని మంజీరా నది సమీపంలో ఉన్న కపిల్ పొలం వద్దకు అందరూ కలిసి వెళ్లారు. కపిల్ పొలం వద్ద పనిలో ఉండగా మిగతా వారు సమీపంలోని మంజీరా నది చెక్‌డ్యాం వద్దకు చేరుకున్నారు. నదిలోకి దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలోకి జారిపోయిన మంజుల, కపిల్ భార్య స్వప్న, కుమార్తెలు స్నూని, క్రుతి, వరుసకు కోడలు అయిన శివానీలు నీటిలో మునిగిపోతూ.. కేకలు వేశారు. అరుపులు విన్న కపిల్.. వెంటనే అప్రమత్తమై నీటిలో మునిగిపోతున్న భార్య స్వప్న, పెద్దకుమార్తె క్రుతి, కోడలు శివానీని రక్షించారు. అప్పటికే మంజుల, రెండో కుమార్తె స్నూని నీటిలో మునిగి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్లతో నదిలో గాలింపు చేపట్టి.. ఇద్దరి మృతదేహాలను వెలికి తీయించారు.

కోతుల దాడి.. భయంతో పరుగెత్తి బాలుడి మృతి



నడిగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ : కోతులు వెంట పడటంతో భయంతో పరుగెత్తిన బాలుడు ప్రాణాలను కోల్పోయిన ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మొక్క వీరబాబు కుమారుడు నిశాంత్ (12), దేశగాని సతీశ్ కుమారుడు మణీందర్‌తో కలిసి గ్రామంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లుండగా.. మార్గమధ్యంలో ఒక్కసారిగా కోతుల గుంపు వీరిపైకి దూసుకొచ్చాయి. ఇద్దరు భయాందోళనలకు గురై ప్రాణభయంతో పరుగు తీశారు. ఈ క్రమంలో నిశాంత్ కింద పడిపోవడంతో పక్కనే ఉన్న మణీందర్ గట్టిగా కేకలు వేశాడు. దీంతో కోతులు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఇద్దరు యువకులు నిశాంక్‌ను ద్విచక్ర వాహనంపై గ్రామీణ వైద్యుడి దగ్గరికి తీసుకెళ్లగా డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో 108కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి వచ్చిన అంబులెన్స్‌లో పరీక్షించిన వైద్య సిబ్బంది నిశాంత్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

ఇసుక ట్రాక్టర్లను ఢీకొన్న లారీ..

క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్



ప్రకాశం, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రకాశం జిల్లా టంగుటూరు 16వ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళ్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరో కారు దెబ్బతింది. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, హైవే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అతి కష్టం మీద డ్రైవర్‌ను బయటకు తీశారు. అనంతరం హైవే అంబులెన్స్‌లో ఒంగోలుకు తరలించారు. ప్రమాదంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

క్లోరోఫామ్ లీకై ఇద్దరు కార్మికుల మృతి

సరక లాబొరేటరీస్ పరిశ్రమలో ఘటన



జిన్నారం, విశ్వం వాయిస్ న్యూస్ : పరిశ్రమలో క్లోరోఫామ్ లీకై ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరక లాబొరేటరీస్ పరిశ్రమలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. జిన్నారం సీఐ నాగార్జునగౌడ్ కథనం ప్రకారం.. ఘటనలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన షిష్ట్ ఇన్‌ఛార్జి పి.సుదర్శన్‌రావు (44)తో పాటు విజయనగరం జిల్లాకు చెందిన కీలపర్తి బాలాజీ (29) అనే కార్మికుడు మృతి చెందారు. రాత్రి 11.15 గంటలకు ప్రొడక్షన్ యూనిట్-2లో పనిచేస్తుండగా క్లోరోఫామ్ లీక్ కాగా ఎవరూ గమనించలేదు. అక్కడే ఉన్న సుదర్శన్‌రావు, బాలాజీలు దానిని పీల్చి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గమనించిన కార్మికులు వెంటనే సూపరింటెండెంట్ ఓ, ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆపరేటర్ గోక ప్రసాద్, సూపర్‌వైజర్‌లు అనిరెడ్డి కృష్ణారెడ్డి, నిమ్మ గణేశ్, హెల్పర్‌లు అన్వేశ్‌రెడ్డి, రవితేజ్, సేఫ్టీ జూనియర్‌గా శిక్షణలో ఉన్న పి.యుగంధర్‌రెడ్డి అస్వస్థతకు గురి కాగా.. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సుదర్శన్‌రావు భార్య సరోజని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు

కాకినాడ జిల్లా | తూర్పు గోదావరి జిల్లా | డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆదివారం, 25 అక్టోబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూజ బద్ధత

www.viswamvoice.com

తుఫాను ముప్పు నేపథ్యంలో

ముందస్తు సహాయక చర్యలకు సిద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలపడి తీవ్ర తుఫాను గా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులతో తుఫాను ప్రభావం, ముందస్తు సన్నద్ధత,ప్రజల తరలింపు,అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, 24 గంటల్లో 20 నుంచి 25 సెంటీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 27వ తేదీ రాత్రి లేదా 28వ తేదీ ఉదయం తుఫాను తీరం దాటే అవకాశం ఉందని, తీరం దాటే ప్రాంతంపై ఈ నెల 26వ తేదీ సోమవా రం ఉదయం స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మచిలీపట్నం నుంచి దక్షిణ ఒడిశా తీరం మధ్య ఎక్కడైనా తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నందున తీర ప్రాంత ప్రజలను ముందు గానే గుర్తించి అవసరమైన సందర్భాల్లో సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజల భద్రతకు ప్రాధాన్యం

తీర ప్రాంతాల్లోని మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, సముద్రంలో ఉన్న బోట్లు, మెకనైజ్డ్, మోట రైజ్డ్ పడవల వివరాలను సేకరించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలు, సిబ్బందిని ముందుగానే సిద్ధం చేయాలన్నారు.తీర ప్రాంతాల్లో గతంలో సంభవించిన గర్భిణులను గుర్తించి ఈ నెల 26వ తేదీలోగా ఆసు పత్రులకు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మినహా ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటల తర్వాత ప్రజలు బయటకు రాకుండా అవసరమైన అవగాహన కల్పించాలని తెలిపారు.

వ్యవసాయ, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్ల కుండా చర్యలు

వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులు రైతులను అప్రమత్తం చేసి కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వీలైనంత త్వరగా కోసుకునేలా సూచనలు ఇవ్వాలన్నా రు. అరటి,బొప్పాయి, మామిడి తదితర ఉద్యానవన పంటలు ఈదురుగాలులకు దెబ్బతినకుండా తగిన రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గత వర్షాలకు దెబ్బతిన్న



కాలువలు,గండ్లు పడిన ప్రాంతాలను వెంటనే పరి శీలించి మరమ్మతులు చేపట్టాలన్నారు.

రహదారులు, డ్రైనేజీపై ప్రత్యేక పర్యవేక్షణ

ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయ తీరాజ్ శాఖల ఇంజనీర్లు రహదారులపై రాకపోక లకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.ఈదురు గాలులకు చెట్లు కూలిన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులు రెవెన్యూ శాఖ సహకారంతో వెంటనే స్పందించి జేసీబీలు, మినీ క్రేన్ల సహాయంతో చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని సూచించారు.దెబ్బతిన్న రహదారుల పద్ద హెచ్చ రిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కాలువలు,డ్రైనేజీల్లో పేరుకుపోయిన గుర్ర పుడెక్క ఇతర అడ్డం కులను తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. సామర్లకోట కాలువ వంటి ప్రాంతాల్లో గతంలో ఎదు రైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇరుకైన కల్వర్టులు, చిన్న పైపులు, జాతీయ రహ దారుల వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. మున్సిపల్ పరిధిలోని వార్డులను వేర్వేరు బృందాలకు కేటాయించి, అవసరమైన యంత్రాలు, సిబ్బందితో పారిశుద్ధ్య, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలన్నారు. సముద్ర ముఖద్వారం వద్ద ముంపునీరు నజావుగా సముద్రంలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు

ఈదురుగాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకూలే ప్రమాదం ఉన్నందున తగినన్ని విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఇతర సామగ్రి, మరమ్మతు సిబ్బందిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని తాగునీటి పథకాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, జనరేటర్లు, డీజిల్ అందుబాటులో ఉంచా లని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరా నిలిచిపోకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి

తుఫాను పెల్లరను వెంటనే తనిఖీ చేసి తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, జన రేటర్లు, న్యాయమైన భోజనం తదితర వసతులు అందుబాటు లో ఉండేలా రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కోస్తా ప్రాంతంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు సరిపడా ఉండేలా చూడా లన్నారు. తుఫాను సమ యంలో అత్యవసర సేవలకు ఇంధన కొరత ఏర్పడకుండా ముందస్తు సమన్వయం చేసుకో వాలని సూచించారు.

వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి

ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కాకినాడ జీజీహెచ్‌లో విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్లు, తగినంత డీజిల్ నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలలో యాంటీ వెనమ్‌తో సహా అత్యవ సర మందులు అందుబా టులో ఉండేలా చూసు కోవాలని సూచించారు.

కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠంగా ఉంచాలి

అన్ని మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల టవర్లు నిరం తరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, మొబైల్ టవర్ల జనరేటర్లకు తగి నంత డీజిల్ అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాల యాల్లోని వైర్‌లెస్ సెట్లు సక్రమంగా పనిచేస్తు న్నాయో లేదో తనిఖీ చేయాలని తెలిపారు. తీర ప్రాంత మండలాలతో పాటు కాకినాడ అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని కమ్యూనికేషన్ వ్యవస్థలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, కలెక్టరేట్‌లో ఈ నెల 26వ తేదీ ఉద యం నుంచి కంట్రోల్ రూమ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, ఇంజనీరింగ్ శాఖల సిబ్బంది కంట్రోల్ రూమ్ తో సమన్వయం చేసు కుంటూ అందుబాటులో ఉండాలన్నారు.

పశువుల రక్షణకు చర్యలు

వరద నీటిలో మూగ జీవాలు చిక్కుకోకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు. కాకినాడ రూరల్, ఏలేశ్వరం, రైతుబజారు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దున అకస్మిక ప్రజలు, పశు పోషకులను అప్రమత్తం చేయాల న్నారు. పశు వులను చెట్ల కింద కట్టకుండా సురక్షిత ప్రాంతాల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలి

అవసరమైన ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీ ఆర్ఎఫ్ బృందాలను మోహరించేందుకు ఈ నెల 26 వ తేదీలోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదే శించారు. కోరింగ పర్యాటక ప్రాంతంలో తుఫాను ప్రభావం దృష్ట్యా అటవీ శాఖ అధికారులు రెండు రోజుల పాటు పర్యాటకుల సందర్శనను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిత్యావసర సరుకుల పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు నిత్యావసర సరుకుల కొరత ఏర్పడకుండా ఈ నెల 26వ తేదీలోగా పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా అందు బాటులో ఉండాలని తెలిపారు.ఈ నెల 27, 28 తేదీల్లో అన్ని శాఖల సిబ్బంది తమ హెడ్‌క్వా ర్టర్లలోనే ఉండి విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. తుఫాను సన్నద్ధత చర్యల్లో భాగంగా ఈ నెల 29వ తేదీ వరకు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీ ఆర్వో డాక్టర్ డి శిప్పే నాయక్, డిపిఓ రవికుమార్, జలవనుల శాఖ ఈ ఈ శేషగిరిరావు, డ్రైనేజీ విభాగం ఈ ఈ ఎం వి వి కిషోర్, డీఈవో పి రమేష్, ఎమ్ హెచ్ ఓ పృథ్వి చరణ్, ఆర్ డబ్ల్యూ ఎస్,ఎన్ ఈ మహమ్మద్ అబ్దుల్ మదీన్, పి ఆర్ ఎస్ ఈ, పి రామ కృష్ణా రెడ్డి, ఆర్టిఓ ఎస్ మల్లి బాబు, డి ఎం సివిల్ సప్లై ఆనందరావు, డీఎస్ఓ టి ప్రసన్నలక్ష్మి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- కోటనందూరు పోలీస్ స్టేషన్ అవరణలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం
- విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై టి.రామకృష్ణ



కోటనందూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా, శనివారం కాకినాడ జిల్లా,కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్సై టి.రామకృష్ణ ఆధ్వర్యంలో కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసు శాఖ విధులు, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, పోలీసులకు ప్రజలకు మధ్య సత్సంబంధాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, పోలీసు అధికారులు నిర్వహించే విధులు, ఫిర్యాదుల స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, అత్యవసర సమయాల్లో పోలీసులను సంప్రదించే విధానం తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై టి. రామకృష్ణ విద్యార్థులతో మాట్లాడుతూ, దేశ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బాలల రక్షణ, మహిళల భద్రత, రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అంటే భయపడే ప్రదేశం కాదని, ప్రజలకు రక్షణ కల్పించి న్యాయం అందించేందుకు నిరంతరం సేవలందించే కేంద్రం అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని మంచి పౌరులుగా ఎదగాలని, పోలీసు అమరవీరుల స్ఫూర్తితో సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసులకు, ప్రజలకు మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయడమే ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలకు 70వేలు విలువైన సామగ్రిని అందజేసిన శివ,అంబికా దంపతులు

కోటనందూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయానికి అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిన్నగొలుగొండపేట గ్రామానికి చెందిన అంకంరెడ్డి నూకరాజు కుమారుడు అంకంరెడ్డి వెంకట సత్య ఈశ్వర రావు(శివ, ఎన్నారై) అంబిక దంపతులు, ప్రముఖ దాత అంకంరెడ్డి నూకరాజు స్వయంగా విద్యార్థినుల సౌకర్యార్థం ఉదారంగా పలు విరాళాలు అందజేశారు. పాఠశాలలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యార్థినుల చదువు కొనసాగేందుకు రూ. 50 వేల రూపాయలు విలువైన ఇన్వర్టర్ వ్యవస్థను, అలాగే కూర్చోవడానికి సౌకర్యంగా ఉండేలా 20వేల రూపాయలు ఖర్చుతో 30 కుర్చీలను పాఠశాలకు బహుకరించారు. దీనితో పాటు పాఠశాలలో విద్యార్థినులు మరియు సిబ్బంది (300 మంది) అందరికీ రుచికరమైన ప్రత్యేక మధ్యాహ్న విందు భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... దాతలు సమాజ సేవలో భాగస్వాములై బాలికల విద్యకు, వారి వసతి సౌకర్యాలకు బాస టగా నిలవడం ఎం తో అభినందనీయమని కొనియాడారు. ఇన్వర్టర్ మరియు కుర్చీల విద్యార్థినులకు ఎంతో ఉపయోగ పడతాయి తెలిపారు.



విద్యార్థినుల సంక్షేమం కోసం ముందుకు వచ్చిన దాతల కుటుంబానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థినుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలను జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, జి ని డి వో వెంకటలక్ష్మి , ఎంతఈఓ లు శ్రీనివాస్ రావు, రామ్ శేఖర్ కృతజ్ఞతాభినందనలు తెలియజేసినట్లు ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, దాతల కుటుంబ సభ్యులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.





మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం.. అభివృద్ధి చేసి చూపించాం

రామచంద్రపురంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారం



రామచంద్రపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం పట్టణ అభివృద్ధిని కొనసాగించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం పట్టణంలోని 31, 29, 30 తదితర వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు ఆయా వార్డుల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధిని చూపించడమే తమ ప్రభుత్వ నిబద్ధతని, భవిష్యత్తులో రామచంద్రపురం పట్టణానికి మరింత మెరుగైన అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను పరిశీలించాలని మంత్రి కోరారు. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుకు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని, పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు శేషారావుతో పాటు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను స్వీకరించారు. పట్టణానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, పట్టణ అభివృద్ధిని కొనసాగించడం తమ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, 31వ వార్డు అభ్యర్థి గుబ్బల వెంకటరమణ, 29వ వార్డు కూటమి అభ్యర్థి అంగర జయలక్ష్మి, 30వ వార్డు అభ్యర్థి చింతాకుల చంద్రకాంత, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, నియోజకవర్గ టీసీ నాయకులు దంగేటి గౌరీశంకర్, కట్టా నాగేశ్వరరావు, మేడిశెట్టి సూర్యనారాయణ, దొమ్మలపాటి విజయలక్ష్మి, రాజశేఖర్, వాసంశెట్టి చంద్రశేఖర్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

న్యాయ అవగాహన సదస్సు



రామచంద్రపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చిట్టిబాబు ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వరరావు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టాలు, వాటి పరిధి గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. ఈ చట్టాలపై అవగాహనను తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగతంగా శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యర్యంలో కే. రవిబాబు నేతృత్వంలో ఈగల్ క్లబ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎన్.కళ్యాణి, డి.సత్యనారాయణ, ఇతర న్యాయవాదులు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ ఎన్.వి. రమణ, షహజాదీ బేగం, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంగవరం మండలంలో

మంత్రి వాసంశెట్టి సుభాష్ విస్తృత ప్రచారం

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం



కె.గంగవరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజకవర్గం కె. గంగవరం మండలం కొత్తకోట, కోటిపల్లి, ఉండూరు గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థుల తరపున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోట గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి వైట్ల నారాయణమూర్తి మార్గండేయులు, కోటిపల్లి గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి రచ్చా రాజ్యలక్ష్మి, ఉండూరు ఎంపీటీసీ అభ్యర్థికి మద్దతుగా మంత్రి ఇంటింటా పర్యటిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక అభివృద్ధిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి జరగాలంటే ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కోట, కోటిపల్లి, ఉండూరు గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని, ప్రజల సహకారంతో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పవ్వుల మసేను (రేవు శేను), కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై

నిరంతర నిఘా ఏర్పాటు చేయాలి

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు పి.ప్రశాంతి



అమలాపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, ఆయా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పలు మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా చర్యలను ఆమె క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ఇందిరాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు, అల్లవరం, అమలాపురంలోని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కార్యాలయం, కె. గంగవరం, ఐ. పోలవరం మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఐ. పోలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి. ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలనలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే సమకూర్చుకోవాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ బి. రమణ, ముమ్మిడివరం మున్సిపల్ కమిషనర్ రవివర్మ, ముమ్మిడివరం తహసీల్దార్ టీ. సుభాష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో పాత్తు ధర్మాన్ని పాటించి

కూటమి అభ్యర్థులను గెలిపించండి

తుని ఎమ్మెల్యే యనమల దివ్య



కోటనందూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : పొత్తు ధర్మాన్ని పాటించి కూటమి అభ్యర్థులను గెలిపించండని ప్రభుత్వ విప్ యనమల దివ్య శ్రేణులకు పిలుపునిచ్చారు. తుని మున్సిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై తుని కూటమి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు,జనసేన నాయకులు తోట సుధీర్,చోడిశెట్టి గణేష్,చోడిశెట్టి త్రిమూర్తిస్వామి ప్రభృతులతో చర్చించారు. అనంతరం కూటమి చైర్మన్ అభ్యర్థి శరకణం శ్రీలత, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్ తదితరులతో కలిసి కూటమి వార్డు అభ్యర్థులతో సమావేశమైన యనమల దివ్య "చెప్పాం... చేస్తున్నాం" పోస్టర్‌ను ఆవిష్కరించి ఇదే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు తుని మోడల్ పట్టణముగా తీర్చిదిద్దుతామన్నారు.రెండేళ్ళ తన పాలనలో వివక్షత లేకుండా అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, పక్కా డ్రైన్లు, శ్రేష్ఠమైన త్రాగునీరు,శానిటేషన్ మెరుగుపర్చడం జరిగిందన్నారు. అవసరాన్ని బట్టి స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు,కమ్యూనిటీ హాలు నిర్మాణాలను ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మున్సిపాల్టీలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. తునిని మోడల్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దే ప్రణాళికల్లో భాగంగా ఇప్పటి వరకూ 57 కోట్లు ఖర్చు చేసామని వివరించిన ఎమ్మెల్యే ఇంకా 141 కోట్లతో అభివృద్ధి పనులు సిద్ధంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అభివృద్ధి ఆగకూడదని పనులన్నీ పూర్తి కావాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు ఉండాలన్నారు. అందరూ పొత్తు ధర్మం పాటించి అభ్యర్థులు ఎవరైనా కూటమిని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

23వ వార్డులో కూటమి అభ్యర్థుల తరపున

యువనాయకుడు కరణ్ ఇంటింటి ప్రచారం



అమలాపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : అమలాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 23వ వార్డు పరిధిలో బుచ్చెమ్మ అగ్రహారం, కుమ్మర వీధుల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తనయుడు, యువనాయకుడు కరణ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్ల శ్రీధర్‌కు గాజు గ్లాస్ గుర్తుపై, తెలుగుదేశం పార్టీ 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చిక్కాల లక్ష్మికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంలో బుచ్చెమ్మ అగ్రహారం, కుమ్మర వీధులతో పాటు 23వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తామని కరణ్ పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి ఎన్నికల్లో తమకు సహకరించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో 110 నామినేషన్ల పరిశీలన

ఒక నామినేషన్ తిరస్కరణ



రామచంద్రపురం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిలాల ఆదేశాల మేరకు, రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం, కె. గంగవరం మండలాలకు సంబంధించి ఎంపీటీసీ/జెడ్పీటీసీ 2026 ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారుల మార్గదర్శకత్వంలో నామినేషన్ల పరిశీలనతో పాటు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, బ్యాలెట్ బాక్సుల భద్రపరచడం, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటు, బ్యారికేడింగ్, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం మండలంలో ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 110 నామినేషన్లను ఈరోజు ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో పరిశీలించారు. వీటిలో 109 నామినేషన్లు ఆమోదం పొందగా, నల్లపేటపాడు ఎంపీటీసీ స్థానానికి సంబంధించిన ఒక నామినేషన్ తిరస్కరించబడింది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 24, 2026న పూర్తయినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. అక్టోబర్ 25, 2026న అభ్యర్థులు అప్పీళ్లు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అక్టోబర్ 26, 2026న ఉదయం 8 గంటల నుంచి అప్పీళ్ల పరిశీలన నిర్వహించనున్నారు. అనంతరం అక్టోబర్ 27, 2026న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

స్థానిక సంస్థల ఎన్నికలను

నిష్పక్షపాతంగా పటిష్టంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బి.లావణ్య వేణి



కాకినాడ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత వాతావరణంలో ప్రశాంతం గా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ పై స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీల కురాలు, వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్ పి.బిందుమాధవ్‌తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం, శిక్షణ,పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ,భద్రతా చర్యలు తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాధారణ పరిశీలకులకు,వ్యయ పరిశీలకులకు వివరించారు. జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకులు బి.లావణ్య వేణి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో మొత్తం 1,312 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని, గత ఎన్నికల్లో సమస్యలు తలెత్తిన, సున్నితమైన ప్రాంతాల్లోని 626 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారుల సమన్వయం తో ఇప్పటికే 257 కేంద్రాల్లో సమస్యలను పరిష్కరించామని, మిగిలిన కేంద్రాల్లోనూ రానున్న ఒకటి, రెండు రోజుల్లో అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ చేపడతామని వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 10 వేల మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పోలింగ్ విధులకు అవసరమైన సిబ్బందిని సమర్థవంతం గా వినియోగించుకుంటూ, అన్ని కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాలు

ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సిన అర్హులైన ఉద్యోగులు, ఇతర సిబ్బంది జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు.ప్రతి మండలానికి విడివిడి గా పోస్టల్ బ్యాలెట్ల పంపడం,సిబ్బందిని ఇతర మండలాలకు తరలించడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ఓటరు ఏ మండలంలో నమోదై ఉన్నారో,అదే మండల కేంద్రంలో లేదా సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయం లో తగిన వసతులున్న సమావేశ మందిరాలను గుర్తించి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.దీంతో అర్హులైన ఉద్యోగులు తమ ఓటు నమోదైన మండలంలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు సౌకర్యం కల్పించ వచ్చునన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన తేదీలు, విధివిధానాలను ఎన్నికల షెడ్యూల్, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఖరారు చేయనున్నట్లు వివరిం చారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

జిల్లాలోని 1,312 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు (పి ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులకు (ఏ పి ఓ) మొదటి విడత శిక్షణ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడంతోపాటు, పోలింగ్ నిర్వహణలో అనుసరిం చాల్సిన నిబంధనలు, విధివిధానాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు. రెండో విడత శిక్షణను సంబంధిత మండలాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యానర్లు, ఇతర ఎన్నికల సామగ్రిని సకాలంలో సిద్ధం చేయాలని, శిక్షణా కార్య క్రమాలకు సిబ్బంది పూర్తిస్థాయిలోహాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచిం చారు.

పురపాలక ఎన్నికల నిర్వహణపై సమీక్ష

కాకినాడ కార్పొరేషన్ మినహా జిల్లాలోని పెద్దాపురం,సామర్లకోట, పిఠాపురం తుని, గొల్లప్రోలు ఏలేశ్వరం పురపాలక సంఘాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కూడా సమీక్షించారు. ఈ ఆరు పురపాలక సంఘాల్లో మొత్తం 191 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు సమావేశంలో వివరించారు. పట్టణ ప్రాంతాల్లో 321 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, మొత్తం 2,18,054 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ల సిద్ధం,ఓటరు స్లిప్పుల పంపిణీ,పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన,భద్రతా ఏర్పాట్లను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

భద్రత,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

సమస్యాత్మక,సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, పరిస్థితులకు అనుగుణంగా మైక్రో అబ్జర్వర్ల నియామకం, వెబ్‌కాస్టింగ్ వంటి పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలని సాధారణ పరిశీలకులు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లు, నీడ వంటి కనీససదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు భ్రాఘిక రద్దీకి ఏర్పాటు పటిష్టం చేసినట్లు జిల్లా ఎస్పి బిందు మాధవ్ వివరించారు. ఈ సమావేశం లో జడ్పిటిసి రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, వ్యయ పరిశీలకులు సంకేత్ గరుడ, డి ఆర్వో డాక్టర్ తిప్పే నాయక్, జడ్పీ సీఈఓ లక్ష్మణ రావు, డిపిఓ రవికుమార్ ఎన్నికల నిర్వహణకు నీ మించబడిన వివిధ శాఖల అధికారులు, వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యం

కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్



కాకినాడ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, స్వేచ్ఛాయుత, పారదర్శక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించే క్రమంలో ఎస్పీ కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిందని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించామని తెలిపారు. నేడు జిల్లాలోని 20 మండలాల్లో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ సమగ్ర భద్రతా ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీసు శాఖల నిర్దేశిత ప్రమాణాల ఆధారంగా జిల్లాలోని సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన పోట అదనపు బలగాలను మోహరించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, కాకినాడ డిఎస్పీ ఎన్.ఎస్.వి.కె. దుర్గారావు, సర్పవరం సీఐ సీహెచ్. ప్రకాష్, ఎస్సైలు ఏసుబాబు, శ్రీనివాసు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యనమల ఆరోగ్యం కోసం డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కోటనందూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆరోగ్యం కుదుటపడి కోలుకొని ప్రజల మధ్యకు త్వరగా రావాలని టిడిపి తుని నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో కోటనందూరు శ్రీ పార్వతీ సమేత బోగలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు మండలం నుండి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటా అమ్మాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారావు అమ్మాజీ మాట్లాడుతూ యనమల రామకృష్ణుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వారని ఆయన సేవలు రాష్ట్రానికి, తుని నియోజకవర్గానికి అవసరమని అన్నారు. అస్వస్థకు గురై కాకినాడ ఆస్పత్రిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది సత్యనారాయణ, ముప్పిడి జమీలు, చిట్టుమూరి జమీలు, బడుగు రాజేష్ కుమార్, దార్ల గోపి, లక్కాకుల దేవుళ్ళు, గింజాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రాబోయే తుఫాన్ ప్రభావం

ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు



కాకినాడ రూరల్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్.పోతురాజు ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాల వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. తహసీల్దార్ ఎస్. పోతురాజు మాట్లాడుతూ.. తుఫాను కారణంగా ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు తుఫాను హెచ్చరికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తీర ప్రాంతాల్లో ప్రసవ తేదీలు సమీపించిన గర్భిణులను గుర్తించి, ఈ నెల 26వ తేదీలోగా ఆసుపత్రులకు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కె.ఎల్. సురేష్ కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మేడిచర్ల వెంకట దుర్గా భవాని, మండలంలోని వివిధ గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

మా పోలీసుల సేవలు అభినందనీయం



జిల్లా ఎస్పీ బిందు మాధవ్

కాకినాడ రూరల్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద గత మూడు రోజుల నుండి స్థానిక ఎంపీటీసీ ఎలక్షన్ల నామినేషన్లు వెయ్యటం కోసం అభ్యర్థులు జన సమూహంతో వివిధ పార్టీల వారు ర్యాలీలు వారీగా రావడం జరిగింది. నామినేషన్లు వేసిన అభ్యర్థుల వెరిఫికేషన్ కూడా చేయడం జరిగింది. కాకినాడ సర్పవరం నిఐ ప్రకాష్ తో పాటు రూరల్ లో ఉన్న ఎస్సైలు కానిస్టేబుల్స్ ఈ నామినేషన్ల వ్యవహారంలో ఎటువంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా నామినేషన్లు జరిగేలా చూశారు.శనివారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ నామినేషన్లు జరిగే ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చారు. ఎస్పీ బిందుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ ఈ కాకినాడ రూరల్ లో ఎటువంటి అవంతరాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నామినేషన్లు జరగడం శుభసూచకమని,ఈ మూడు రోజులు విధుల్లో ఉన్న పోలీసు అధికారులను బిందు మాధవ్ అభినందించారు.

నామినేషన్లు అన్నీ సక్రమమే

బి.రమణారెడ్డి రిటర్నింగ్ అధికారి, పి.వెంకటనారాయణ అసిస్టెంట్ రిటర్న్ అధికారి



కోటనందూరు, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : నవంబర్ నెలలో జరగబోయే స్థానిక ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు కోటనందూరు మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు గాను 91 నామినేషన్లు దాఖలు అయ్యాయని, 24వ తేదీ శనివారం జరిగిన పరిశీలనలో 91 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని అన్ని ఆమోదించరం జరిగిందని రిటర్నింగ్ అధికారి బి రమణారెడ్డి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి వెంకట నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని 27వ తేదీన పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని ఈలోపు వివిధ రాజకీయ పార్టీల ద్వారా పోటీ చేసే అభ్యర్థులు బి ఫారాలు సమర్పించాలని ఇండిపెండెంట్ గా పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని తెలియజేశారు. ఎన్నికలు సజావుగా జరగడానికి రాజకీయ పార్టీ అభ్యర్థులు వివిధ శాఖల అధికారులు సహకరించాలని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళి కి లోబడే అభ్యర్థులు ప్రచారం కానీ ఖర్చు కానీ చేయాలని తెలియజేశారు.

కాకినాడ రూరల్‌లో

పిల్లి దంపతుల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



కాకినాడ రూరల్, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి పిల్లి దంపతులు శ్రీకారం చుట్టారు. శనివారం పి.వెంకటాపురం గ్రామంలో కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ నుంచి బరిలో నిలిచిన జడ్పీటీసీ అభ్యర్థిని కుర్ర ఆదిలక్ష్మి, ఎంపీటీసీ-2 అభ్యర్థిని పిల్లి వరలక్ష్మిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు అభ్యర్థులతో కలిసి గ్రామంలో పర్యటించి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్‌పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, గ్రామాల అభివృద్ధికి కృషి చేసేందుకు తమ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ మాజీ ఏఎంసీ చైర్మన్ కుర్ర వెంకట్రాజు , పి వెంకటాపురం గ్రామం మాజీ సర్పంచ్ పెంకె సోమరాజు, టీడీపీ పి వెంకటాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింగరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాళ్ళ శ్రీనివాస్, తెలుగు యువత ఉపాధ్యక్షులు సందీప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యురాలు గుత్తుల లక్ష్మి, వానంశెట్టి అంజిబాబు, ట్రేడర్స్ ఉపాధ్యక్షులు రామచల్లాజి, చిల్లపల్లి గణపతి ,ఏడుకొండలు, పదమటి వీరబాబు, పెంకె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో నగరంలో రూ.604 కోట్లతో అభివృద్ధి పనులు

2వ డివిజన్‌లో రూ.16 కోట్లతో అభివృద్ధి - డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : నగర అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లలో రూ.604 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాబోయే మున్సిపల్ కార్పొ రేషన్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన 2వ డివిజన్‌లోని గోపాల్ నగర్ పుంత రోడ్డులో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా 2వ డివిజన్ పరిధిలో సుమారు రూ.16 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. డివిజన్‌లో చేపట్టిన పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకున్న చర్యలను వివరించారు. స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా గత రెండేళ్లలో రూ.604 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలుకల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా స్థానికులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. స్థానిక అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మణికంఠపై దాడిలో మాజీ ఎమ్మెల్యే

జక్కంపూడిపై కేసు నమోదు : డీఎస్పీ జీవన

- శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- బాధితుడిని పరామర్శించిన బత్తుల, బొడ్డు



కోరుకొండ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ఉత్తర మండల డిఎస్పి పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని డిఎస్పీ జీవన తెలిపారు. శనివారం కోరుకొండ పోలీస్ స్టేషన్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోని బుచ్చింపేట వైయస్సార్ ఎంపీటీసీ అభ్యర్థి అనపర్తి మణికంఠ పై, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా దాడి చేసినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి, కోరుకొండ ఎస్సై శివాజీ దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఈ కేసులో రాజాతో పాటు అనుచరులు ఉన్నట్లు దర్యాప్తులో తేలితే అందరిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన, శాంతి భద్రతకు విఘాతం కలిగించిన ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. మండలంలో 143 సెక్షన్ అమల్లో ఉందని, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడానికి పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉన్నారు.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. బాధితుడు మణికంఠను రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి పరామర్శించి, అన్నివిధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్వివి సత్యనారాయణ మూర్తి, ఎస్ఐ ఆర్ శివాజీ పాల్గొన్నారు.

బూరుగుపూడిలో జోరందుకున్న సుమా ప్రచారం

గ్రామాభివృద్ధికి గెలిపించాలని అభ్యర్థన



కోరుకొండ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని బూరుగుపూడి గ్రామంలో వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి పెన్నాడ సుమ ప్రచారం ముమ్మరం చేసింది. శనివారం గ్రామంలోని ఆరోవార్డులో ఇంటింటికి వెళ్లి, అందరితో మమేకమై గ్రామాభివృద్ధికి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ గ్రామం 15 ఏళ్లుగా రాజమండ్రి కార్పొరేషన్ లో విలీనం పేరుతో అభివృద్ధికి దూరమైందని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే భాగంలో తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. విజ్ఞులైన ప్రజలు మాకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకొని, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు పెన్నాడ త్రిమూర్తులు, కంటే సత్యనారాయణ (సత్తిబాబు), పలువురు వైకాపా నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో బుచ్చింపేట ఎంపీటీసీ

జనసేన కైవసానికి రంగం సిద్ధం

బుచ్చింపేటలో రచ్చకెక్కిన వేలం



కోరుకొండ, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని శివాలయాన్ని అభివృద్ధి పేరుతో బుచ్చింపేట ఎంపీటీసీ స్థానాన్ని 16.80 లక్షల రూపాయలకు జనసేన పార్టీ అభ్యర్థి కైవసం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు గ్రామంలో పలువురు వాపోతున్నారు. బుచ్చింపేట గ్రామంలో ఎస్టీ తరపున జనసేన, వైయస్ఆర్సీపీ పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దించాయి. అయితే శుక్రవారం రాత్రి గ్రామస్తులు శివాలయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న తలంపుతో వేలం నిర్వహించగా జనసేన అభ్యర్థి 16.80 లక్షల రూపాయలకు సన్నహాలు పూర్తయినట్లు గ్రామస్తులు బహిరంగంగా వాపోతున్నారు. దీంతో వైఎస్ఆర్సిపి అభ్యర్థి, తమ అధినేత రాజాకు తెలియకుండా ఒప్పందం కుదిర్చుకోవడంతో రాజా తీవ్ర ఆగ్రహానికి లోనై, తమ అభ్యర్థిపై దాడి చేసినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. దీనిపై కోరుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో రాజాతో పాటు వైకాపా శ్రేణులు ఉన్నట్లు తేలితే, వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఏఎస్పీ జీవన తెలిపారు. అదేవిధంగా మండల స్థాయి పదవిపైన కోటిన్నరకు పైరవీలు జరిగినట్లు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ముగిసిన ఎంపీటీసీ నామినేషన్ల పరిశీలన

79 ఎంపీటీసీ నామినేషన్లు అర్హత
నోటీస్ బోర్డులో అభ్యర్థుల జాబితా ప్రచురణ



రాయవరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి దాఖలైన నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియ శనివారం పూర్తయింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. శశాంక ఆధ్వర్యంలో ఎంపీటీసీ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను అధికారులు పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాలను నామినేషన్ పత్రాల పరిశీలనలో అధికారులు పరిశీలించి మొత్తం 79 నామినేషన్ పత్రాలను అర్హమైనవిగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచడంతో అభ్యర్థులు తమ పేర్లు, నామినేషన్ వివరాలను పరిశీలించుకునే అవకాశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి.ఎన్.ఎన్. సూర్యనారాయణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో వి.వి.ఆర్. కృష్ణరాజు, డిప్యూటీ తహసీల్దార్ సంధ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి.ఎన్.ఎన్. గోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియలో

సురేష్ కుమార్ సేవలు అభినందనీయం



మండపేట, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల నామినేషన్ల సమర్పణ, స్క్రూటినీ ప్రక్రియల్లో చురుకుగా పనిచేస్తూ సమర్థవంతమైన సేవలందించిన వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బొడ్డపాటి సురేష్ కుమార్‌ను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ అభ్యర్థుల నామినేషన్లకు సంబంధించి న్యాయపరమైన అంశాలపై అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ, నామినేషన్లన్నీ సక్రమంగా స్వీకరింపజేయడంలో సురేష్ కుమార్ చేసిన కృషి అభినందనీయమని తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే 'జగన్ 2.0' లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి పరిపాలనలో సముచిత ప్రాధాన్యత, బాధ్యతలు కల్పిస్తామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహిస్తున్న పార్టీ పెద్దలకు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు





రాజమహేంద్రవరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : తాపోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఆదేశాల మేరకు రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, విధుల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ రకాల ఆయుధాలు, ఆధునిక ఆయుధాలు, స్వల్ప దూరం, దీర్ఘ దూరం లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, హానికరం కాని ఆయుధాలు, గుంపులను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ గన్స్, డ్రోన్ కెమెరాల పనితీరును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆయుధాలను దగ్గరగా పరిశీలించి, కొన్నింటిని స్వయంగా చేతితో పట్టుకుని ఆసక్తి కనబరిచారు.అలాగే బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ వాహనాలు, ట్రాఫిక్ పోలీసుల పరికరాలు, హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, రక్షణ హెల్మెట్లు, లాఠీలు, అల్లర్ల నియంత్రణ పరికరాలు, వజ్ర వాహనం, మహిళా పోలీస్ స్టేషన్ ప్రత్యేక దర్యాప్తు వాహనం, మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబ్, రక్షక్ వాహనాలను ప్రదర్శించి, వాటి వినియోగం, విధుల నిర్వహణలో వాటి ప్రాధాన్యతను వివరించారు.పోలీసు శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ట్రాఫిక్ నియంత్రణలో ఉపయోగించే వాకీటాకీలు, వి.హెచ్.ఎఫ్. సెట్లు తదితర కమ్యూనికేషన్ పరికరాలు, వివిధ పోలీసు విభాగాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పోలీసు శాఖ విధులు, ప్రజల భద్రత కోసం పోలీసులు చేపట్టే చర్యలు, నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పాత్రను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ టి.వి.ఆర్.కె కుమార్, ఆర్.ఐ వెల్ఫేర్ పి.సంజీవ్ కుమార్, ఆర్.ఐ అడ్మిన్ జి త్రినాధరావు, ఆర్.ఐ హోం గార్డ్స్ దుర్గా ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాలలకుచెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతానగరం పిహెచ్సిలో

ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం



సీతానగరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ ఎం.శైలజ రాణి డా.వి.భవాని ఆధ్వర్యంలో "ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ పోలియో వ్యాధికి వ్యాక్సిన్ కనుక్కున్నకార్తేత్త జోసెఫ్ సాల్క్ జన్మదినమైన అక్టో బర్ 24 ను ప్రపంచ పోలి యో వ్యతిరేక దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపు కోవరం జరుగుతుంది, పోలియో వ్యాధి వల్ల చిన్న పిల్లల్లో అంగవైకల్యం కలు గుతుందని ఇది రాకుండా ఉండరం కోసం పుట్టిన ప్రతి బిడ్డకి విధిగా పోలియో వ్యాక్సిన్ వేయించాలి శర్వాత ఈ వ్యాధి రాకుం డా అనికట్టవచ్చని తెలియ జేశారు. తదుపరి సీతా గరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ "రిందు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెల్త్ఈ, వై.యస్. రాయు డు, పి.హెచ్.ఎస్ కె. ఆది లక్ష్మి, సూపర్ వైజర్ కె. సుధాకర్, ఎస్ అనురాధ, స్టాఫ్ నర్స్ పి.నాగమణి, హెల్త్ అసిస్టెంట్లు నందీశ్, వి. సూర్య చంద్ర రావు, ఫార్మసీ ఆఫీసర్ ఎ. నగీష్, ఎం ఎం ఓ ఎస్. మాధురి,ఆసుపత్రి ఓపి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

సీతానగరంలో 94 నామినేషన్ల పరిశీలన



సీతానగరం, అక్టోబర్ 24, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం లో 20 ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన 94 నామినేషన్లను శనివారం అధికారులు పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి యం.భారతి ఎంపీడీవో, తాసిల్దార్ ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పత్రాలను తనిఖీ చేశారు.





మాటలు రాని అమ్మాయి సినిమాల్లోకి..

పిచ్చోడివా అంటూ అవమానించారు.. నటి తండ్రి ఎమోషనల్

సినిమా రంగంలో సక్సెస్ సాధించాలంటే అందం, అభినయం, హైట్ మాత్రమే కాదు.. ప్రతిభతో పాటు పట్టుదల, కష్టపడే తత్వం కూడా ఉండాలి. ఈ విషయాన్ని ఎంతోమంది నటీనటులు నిరూపించారు. అలాంటి వారిలో నటి అభినయ ఒకరు. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్నప్పటికీ, తన అద్భుతమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ నటిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో సినిమాల్లో కీలక పాత్రలు పోషించి తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అయితే అభినయ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఆమె కష్టం మాత్రమే కాదు.. కుటుంబం అందించిన అండదండలు కూడా ఉన్నాయి. అభినయ జీవిత ప్రయాణం అంత సులభంగా సాగలేదు. చిన్నతనం నుంచే వినికిడి సమస్యను ఎదుర్కొన్న ఆమెకు కుటుంబమే అతిపెద్ద బలంగా నిలిచింది. ముఖ్యంగా ఆమె తండ్రి ఆనంద్.. కూతురిలోని ప్రతిభను గుర్తించి, ఆమెను సినీ పరిశ్రమకు పరిచయం చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే వినికిడి, మాటల సమస్య ఉన్న అమ్మాయిని సినిమాల్లోకి తీసుకురావాలనే ఆలోచనను చాలామంది వ్యతిరేకించారు. ఆమెతో సినిమాలు చేయడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఆనంద్ మాత్రం తన ప్రయత్నాలను ఆపలేదు. అభినయను నటిగా నిలబెట్టేందుకు ఆమె తండ్రి ఆనంద్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. కూతురిలోని ప్రతిభపై నమ్మకంతో అవకాశాల కోసం ప్రయత్నించారు. ఆమెకు సరైన పాత్రలు దక్కేలా కథల ఎంపిక నుంచి షూటింగ్ షెడ్యూళ్ల వరకు పలు విషయాల్లో సహకరించారు. మరోవైపు, అభినయ తల్లి కూడా ఆమె నటనకు అవసరమైన సన్నాహాల్లో కీలక పాత్ర పోషించారు. డైలాగులను అర్థం చేసుకోవడం, సన్నివేశాలకు అనుగుణంగా హావభావాలను పలికించడం, నటనను సాధన చేయడం వంటి విషయాల్లో అండగా నిలిచారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అభినయ ఒక్కో మెట్టు ఎక్కుతూ నటిగా ఎదిగారు. అభినయ సినీ ప్రయాణంలో దర్శకుడు, నటుడు సముద్రఖని కీలక పాత్ర పోషించారు. తనకు సినిమా అవకాశాలు రావడంలో ఆయన ప్రోత్సాహం ఎంతో ఉందని అభినయ పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. ఆయన తనపై నమ్మకం ఉంచడం వల్లే నటిగా ముందుకు వెళ్లగలిగానని తెలిపారు. సినీ రంగంలో తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. భాషతో సంబంధం లేకుండా హావభావాలతో భావోద్వేగాలను పలికించగలగడం అభినయ ప్రత్యేకతగా నిలిచింది. వినికిడి లోపం ఉన్నప్పటికీ అభినయ తన జీవితాన్ని ఆ పరిమితులకే కట్టిపడేయలేదు. తన పరిస్థితిని సహజంగా స్వీకరిస్తూ, చేయాలనుకున్న పనిపై దృష్టి పెట్టారు. చిన్నతనంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. ఆమె ఎదుగుదలలో తల్లిదండ్రుల సహకారం ఎంత ముఖ్యమో, ఆమె పట్టుదల కూడా అంతే కీలకమని చెప్పవచ్చు. వైకల్యం ఉన్నంత మాత్రాన ప్రతిభకు అడ్డుకట్ట పడదని అభినయ తన ప్రయాణంతో నిరూపించారు.తన నటనతో పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్న అభినయ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రజినీకాంత్ వంటి అగ్ర నటులు తన నటనను మెచ్చుకున్న విషయాలను ఆమె తన అనుభవాల్లో పంచుకున్నారు. అలాగే సూర్య తండ్రి శివకుమార్‌తో పాటు అల్లు అర్జున్, మహేష్ బాబు, వెంకటేష్ వంటి ప్రముఖ నటులతో తనకు ఎదురైన అనుభవాల గురించి కూడా మాట్లాడారు. వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. అభినయ కథ కేవలం ఒక నటి విజయగాథ మాత్రమే కాదు. కుటుంబం అండగా నిలిస్తే, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవచ్చనే సందేశాన్ని అందిస్తుంది. కూతురి సామర్థ్యాన్ని నమ్మి ఆమెకు అండగా నిలిచిన తండ్రి ఆనంద్, ప్రతి దశలో సహకరించిన తల్లి.. వీరందరి మద్దతుతో అభినయ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని, అవకాశాలు మరియు ప్రోత్సాహం లభిస్తే ఎవరైనా తమ కలలను నిజం చేసుకోవచ్చని ఆమె ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది.

సినీ వాయిస్ CINE VOICE

అలాంటి మహిళలకు ఇదే నా వార్నింగ్..

ఆ ప్రవర్తన సరికాదు..

రామ్ చరణ్ సతీమణి ఉపాసన హెచ్చరిక..



ఉపాసన కొణిదెల ఫెస్టివల్స్ ఫర్ జాయ్ 5వ వార్షికోత్సవంలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. యాంకర్ సుమ కనకాల కృషిని ప్రశంసిస్తూ, మహిళలు ఒకరికొకరు మద్దతుగా నిలవాలని, ఒకరి బాధ మరొకరి విజయం కాకూడదని అన్నారు. సానుకూల దృక్పథంతో, కలిసి ఎదగాల్సిన ఆవశ్యకతను తెలిపారు. అలాగే ఇది మహిళా సాధికారతకు ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. యాంకర్ సుమ కనకాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఫెస్టివల్స్ ఫర్ జాయ్ 5వ వార్షికోత్సవ వేడుకలు మహిళా సాధికారత, ఐక్యతకు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్మన్ ఉపాసన కొణిదెల ముఖ్య అతిథిగా హాజరై, స్ఫూర్తిదాయకమైన కామెంట్స్ చేశారు. వైజాగ్ నుండి వచ్చిన హైమ గారు ఉపాసనకు ప్రత్యేకమైన ఖాదీ చీరను బహుకరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఉపాసన తన ప్రసంగాన్ని ప్రారంభించకముందు, కార్యక్రమ నిర్వాహకురాలు సుమ కనకాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఐయామ్ స్టక్ ఇన్ ఎక్సలెన్స్" అని సుమ అన్న మాటలను గుర్తు చేసుకున్నారు. సుమ కనకాల శక్తివంతమైన, ఆత్మవిశ్వాసం కలిగిన, విజయవంతమైన మహిళ అని ప్రశంసించారు. "ఆమెలో ఆత్మవిశ్వాసం ఆమె నుండే వచ్చింది, మనమంతా ఆమె నుండి స్ఫూర్తి పొందుతాము" అని ఉపాసన పేర్కొన్నారు. అనేక ఆడియో ఫంక్షన్లలో సుమ షోను ఎంత సమర్థవంతంగా నడిపిస్తారో, ఆమె ఎంత మంది హృదయ స్పందనలను ఎంత సునాయాసంగా నిర్వహిస్తారో ఆమె వివరించారు. అనంతరం, ఉపాసన తన కీలక సందేశాన్ని అందించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఒక లోతైన సమస్యను ఆమె ప్రస్తావించారు. కొందరు మహిళలు తమ సొంత విజయాల కోసం, లేదా బలహీనమైన పురుషుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఇతర మహిళలను తొక్కేస్తున్నారని ఆమె హెచ్చరించారు. ఈ ప్రవర్తన సరికాదని, "ఒక మహిళ నొప్పి మరొక మహిళ విజయం కాకూడదు" అని అన్నారు. మహిళలందరూ కలిసికట్టుగా ఉండాలని, ఒకరికొకరు మద్దతునిచ్చుకుంటేనే పురోగమించగలరని ఉపాసన పిలుపునిచ్చారు. "మనం కలిసి ఎదగాలంటే, మనం కలిసి ఉండాలి, మన ఆలోచన విధానం మారాలి" అని ఆమె స్పష్టం చేశారు. స్వార్థం లేకుండా మహిళలను ప్రోత్సహించే వారితోనే తాను నిరంతరం ఉంటానని, అన్యాయం చేసిన వారికి కూడా మారడానికి, కోలుకోవడానికి ఒక అవకాశం ఇస్తానని ఉపాసన తెలిపారు. సానుకూల దృక్పథంతో, మహిళలు ఒకరినొకరు శక్తివంతం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె చెప్పారు.

క్రీడా వాయిస్ మీ క్రీడా వార్తల స్వరము

తెలుగు కుర్రాళ్లు సూపర్..

రెండో టీ20లో కివీస్‌పై పోరాడి గెలిచిన భారత్



న్యూజిలాండ్ గడ్డపై వరుసగా రెండు టీ20ల్లోనూ టీమ్ఇండియా విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో అలవోకగా గెలిచినప్పటికీ.. రెండో పోరులో మన బ్యాటర్లకు కఠిన పరీక్ష ఎదురైంది. కానీ, ఈ సవాల్‌లో టీమ్ఇండియా యువ ఆటగాళ్లు ఒత్తిడిని తట్టుకొని జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. మరీ ముఖ్యంగా తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ - నితీశ్ కుమార్ రెడ్డి అద్భుత పోరాటంతో రెండో టీ20 మ్యాచ్‌లో కివీస్‌పై టీమ్ఇండియా సూపర్ విక్టరీ సాధించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో కివీస్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 6 వికెట్లను కోల్పోయి 19.5 ఓవర్లలో 181 పరుగులు చేసి విజయం సాధించింది. తిలక్ వర్మ (51*: 26 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్), నమన్ ధిర్ (31: 17 బంతుల్లో ఒక ఫోర్, 3 సిక్స్‌లు), నితీశ్ (26*: 13 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్స్), అభిషేక్ శర్మ (27: 21 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తిలక్ వర్మ అందుకొన్నాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మూడో మ్యాచ్ వెల్లింగ్టన్ వేదికగా మంగళవారం జరగనుంది.

ఆరంభం అలా.. చివరికి ఇలా

లక్ష్యం మరీ ఎక్కువ కాకపోయినా పిచ్ మందకొడిగా ఉండటంతో ఆరంభంలో పరుగుల రాక కష్టమైంది. దూకుడుగా ఆడే సంజు శాంసన్ (14) ఇబ్బంది పడ్డాడు. అభిషేక్ కూడా వేగంగా పరుగులు చేయలేకపోయాడు. ఇక వన్‌డౌన్‌లో వచ్చిన వైభవ్ సూర్యవంశీ (4) విఫలమై నిరాశపరిచాడు. శ్రేయస్ అయ్యర్ (11) కూడా త్వరగా పెవిలియన్‌కు చేరాడు. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (4/20) దెబ్బకు భారత బ్యాటింగ్ లైనప్ కకావికలమైంది. 70 పరుగులకే ఐదు వికెట్లను కోల్పోయి టీమ్ఇండియా కష్టాల్లో పడింది. అప్పుడు నమన్ ధిర్ - తిలక్ వర్మ జట్టును ఆదుకొనేందుకు ప్రయత్నించారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. అయితే, నమన్ ఔటైన తర్వాత ఛేదించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోయింది. కానీ, తిలక్ - నితీశ్ మాత్రం పట్టువిడవలేదు. అడపాదడపా బౌండరీలతోపాటు డబుల్స్ ఎక్కువగా తీశారు. ఈ క్రమంలో తిలక్ తన అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. ఆఖరి మూడు ఓవర్లలో భారత్‌కు 46 పరుగులు అవసరం. డఫీ వేసిన 18వ ఓవర్‌లో 17 పరుగులు.. నాథన్ స్మిత్ వేసిన 19వ ఓవర్‌లో 18 పరుగులు రాబట్టడంతో భారత్ సమీకరణం తేలికైంది. చివరి ఓవర్‌లో 11 పరుగులు కావాల్సి వచ్చింది. మరో బంతి మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించి సిరీస్‌లో మరింత ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

మళ్లీ ఫిలిప్స్ హాఫ్ సెంచరీ

కివీస్ డేంజరస్ బ్యాటర్లు టిమ్ సీఫర్ట్ (7), ఫిన్ అలెన్ (14), డారిల్ మిచెల్ (6) త్వరగా పెవిలియన్‌కు చేరినా.. న్యూజిలాండ్ 180 పరుగులకు చేరిందంటే గ్లెన్ ఫిలిప్స్ (70: 43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), బెవోన్ జాకబ్స్ (58: 46 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్) అద్భుతమైన ఆటతీరే కారణం. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు ఏకంగా 118 పరుగులు జోడించారు. ఈ క్రమంలో ఫిలిప్స్ వరుసగా రెండో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దాదాపు నాలుగేళ్ల తర్వాత వచ్చిన భువీ (1/50) మళ్లీ భారీగా పరుగులు సమర్పించాడు. అర్ష్‌దీప్ 2.. భువీ, ప్రిన్స్, నితీశ్ తలో వికెట్ తీశారు.

ఇది భారత్‌కు 300వ టీ20..

మైలురాయి మ్యాచుల్లో ఏమైందంటే?



న్యూజిలాండ్‌పై విజయంతో అంతర్జాతీయ టీ20ల్లో భారత్ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఇప్పటి వరకు ఏ జట్టూ కూడా 300 టీ20 మ్యాచుల్లో 200ం విజయాలను నమోదు చేయలేదు. తొలి టీమ్‌గా భారత్ ఘనత సాధించింది. తొలిసారి టీమ్ఇండియా 2006లో టీ20 మ్యాచ్‌ను ఆడింది. మొదట వంద మ్యాచులకు 12 ఏళ్లు పట్టగా.. రెండో వంద మ్యాచులకు ఐదేళ్లు.. మూడో వంద మ్యాచులకు కేవలం మూడేళ్ల సమయం తీసుకోవడం గమనార్హం.

సరిగ్గా 20 ఏళ్ల కిందట జోహెన్నెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తొలి మ్యాచ్ ఆడింది. అందులో టీమ్ఇండియాదే విజయం.


ఇక వందో టీ20 మ్యాచ్‌లోనూ భారత్ గెలిచింది. ఐర్లాండ్‌తో 2018లో డబ్లిన్‌లో ఆ మ్యాచ్‌ను ఆడింది. 200వ మ్యాచ్‌ను వెస్టిండీస్‌తో 2023లో భారత్ తలపడింది. కానీ, అందులో టీమ్ఇండియాకు ఓటమి ఎదురైంది.

300 అంతకంటే ఎక్కువ టీ20 మ్యాచులు ఆడిన జట్లు కేవలం రెండే. ఇప్పుడు మనం ఆ మైలురాయిని అందుకొన్నాం. ఇందులో 207 విజయాలు, 83 ఓటములు, 10 ఫలితం లేదు.

పాకిస్థాన్ 304 మ్యాచులతో ముందుంది. కానీ, పాక్ 177 మ్యాచుల్లో గెలిచింది. 119 మ్యాచుల్లో ఓడింది. ఎనిమిదింట్లో ఫలితం తేలలేదు.

అప్పుడు కాస్త కంగారు పడ్డాను..

ఇప్పటికి సగమే పూర్తైంది : కెప్టెన్ శ్రేయస్



జట్టులోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మ్యాచ్ విన్నరేనని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు. న్యూజిలాండ్‌పై రెండో టీ20 మ్యాచ్‌లో గెలిచిన తర్వాత అయ్యర్ మాట్లాడాడు. స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోయినప్పుడు.. మ్యాచ్ మా చేతి నుంచి జారిపోతుందేమోనని కంగారు పడినట్లు శ్రేయస్ అంగీకరించాడు. ఆల్‌రౌండర్ల సత్తా ఏంటో మరోసారి తెలిసిందని వ్యాఖ్యానించాడు. తిలక్ వర్మ, నమన్ ధిర్, నితీశ్ బాగా ఆడారని కొనియాడాడు. "ఇలాంటి ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఒత్తిడిని తట్టుకొని జట్టుకు విజయాన్నందించిన తీరు అద్భుతం. అందుకే జట్టులోని ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లని చెబుతా. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఈ మ్యాచ్ ఫలితమే. వరుసగా వికెట్లను కోల్పోయినప్పుడు తిలక్ - నితీశ్ ఆడిన తీరు అభినందనీయం. నమన్ ధిర్ కూడా కీలక సమయంలో విలువైన బౌండరీలు బాదాడు. వెస్టిండీస్‌తో సిరీస్‌లోనూ చాలా బాగా ఆడాడు. మంచి బౌలర్ కూడానూ. ఈ మ్యాచ్‌లోనూ స్పిన్నర్లు శాంట్నర్, బ్రాస్‌వెల్‌ను ఎదుర్కొన్న తీరు బాగుంది. ఆ ఇద్దరు మా నుంచి మ్యాచ్‌ను లాగేసే ప్రయత్నం చేశారు. కానీ, మా కుర్రాళ్లు అలాంటి అవకాశం చేజారనివ్వలేదు. అయితే, ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ఇప్పటికి సగం మాత్రమే పని పూర్తైంది" అని శ్రేయస్ తెలిపాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com